

AMARAVATHI PRAJA SAMSYALA PARISHKARAM RNI : APTEL/25/A1283

# అమరావతి

ప్రజా సమస్యల పరిష్కారం తెలుగు దినపత్రిక



Published From Amaravathi, Ananthapur, Chittoor, East godavari, Krishna, Gunturu, Kadapa, Kurnool, Nelloore, Prakasam, Srikakulam, Visakhapatnam, Vizianagaram, West godavari

సంపుటి : 1 సంచిక : 183 బుధవారం, 28 జనవరి 2026 పేజీలు : 4 వెల : 2

## కేంద్రానికి ధర్మాన లేఖ రాయడం సిగ్గుచేటు



(జనవరి 27) : వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక అత్యంత దుర్మార్గమైన చట్టమని, దీని ద్వారా జగన్ ప్రభుత్వం సామాన్యుల ఆస్తి హక్కులను బలిపీఠం ఎక్కించిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్?రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసిందని, దీనిపై మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గుచేటని విమర్శించారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా

మిగతా 2లో...



### ఒంటినిండా విషం నింపుకుని

## కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారు

- బీఆర్ఎస్ నేతలపై పొంగులేటి ఫైర్
- అధికారం కోల్పోయిన తర్వాత అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని మండిపాటు

(జనవరి 27) : బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయిన తర్వాత అచ్చోసిన

2 లో

## భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం..

# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'

### అన్న ప్రధాని మోదీ

- భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ ప్రశంసలు
- ప్రపంచ జీడీపీలో 25శాతం వాటా ఉన్న ఈ డీల్‌తో ఇరు పక్షాలకూ భారీ అవకాశాలు
- భారత తయారీ, సేవా రంగాలకు ఈ ఒప్పందం ఊతమిస్తుందని వెల్లడి
- టెక్స్‌టైల్స్, జ్యూవెలరీ, లెదర్ రంగాలకు లబ్ధి చేకూరుతుందని వివరణ



2లో

### అది టీడీపీ రక్తంలోనే లేదు..

### అంతా చంద్రబాబు

## సైనికులమే



అమరావతి, (జనవరి 27) : టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు మంత్రి. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్

మిగతా 2వ పేజీలో..

# పెండింగ్ ప్రాజెక్టులు

### పూర్తి చేద్దాం.. పడగొట్టినవి నిలబెడదాం



- పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్రాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులే లక్ష్యంగా కార్యాచరణ
- ప్రాధాన్యత క్రమంలో 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశం
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రణాళికలు

ప్రకాశం జిల్లా (జనవరి 27) : రాష్ట్రంలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన నిర్మాణాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో 10 జిల్లాలను ఉద్యాన కేంద్రాలుగా మార్చే సమీకృత అభివృద్ధి

2 లో..

### శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా

## నగదు పట్టివేత



నంద్యాల, (జనవరి 27) : శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును గుర్తించారు అధికారులు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు..

మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్



ఢిల్లీ, (జనవరి 27) : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు అకీరా. ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా

2 లో

### అమరావతి రైతులకు

## తుది విడత ప్లాట్ల కేటాయింపు

అమరావతి, (జనవరి 27) : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు జనవరి 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ప్లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు. సీడ్ యాక్సెస్ రోడ్డు

మిగతా 2లో...

## మేడారానికి దారులు ఇలా...



ములుగు, జనవరి 27) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పోలీసులు ప్రత్యేక ర్యూట్ మ్యాప్‌ను రూపొందించారు. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, జనగామ, వరంగల్ నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు వరంగల్ మీదుగా ములుగు, పస్రా, వెంగళాపూర్, నార్లాపూర్ మీదుగా మేడారంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. వీరు తిరుగు ప్రయాణం నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్,

2 లో

## భోగాపురానికి గుడ్ న్యూస్




న్యూఢిల్లీ, (జనవరి 27) : బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ భారత్‌లో విమానాల తయారీకి రంగం సిద్ధం చేసుకుంటోంది. అందుకోసం అదానీ, ఎంబ్రాయర్‌ల మధ్య కీలక సహకార ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్,

2 లో

## సీఎం అందుబాటులో లేనందున తనతో చర్చించేందుకు వచ్చారని స్పష్టీకరణ



(జనవరి 27) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నిన్న రాత్రి సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ

2 లో

# వికలాంగుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవంలో వాసవి క్లబ్ సభ్యులు



గిద్దలూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గిద్దలూరు లోని వికలాంగుల స్కూలులో వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగినది. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కొల్లి నాగరాజు వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కందగట్ల వెంకట రమణ రీజినల్ సెక్రటరీ భవనాసి రామాంజనేయులు జోన్ చైర్మన్ సూరే రామచంద్రుడు రీజినల్ చైర్మన్ ఆరవిటి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగినది. వికలాంగుల పాఠశాల పిల్లలకు బిస్కెట్ లు, బ్రెడ్ లు, స్వీట్స్ పంపిణీ చేయటం జరిగినది.

# రాచర్ల మండలంలోని అనుములపల్లి గంగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**- నిర్వహించిన రాచర్ల మండల వ్యవసాయ అధికారి షేక్ మాహబూబ్ భాషా**



రాచర్ల, జనవరి 27 (అమరావతి న్యూస్) : అనుములపల్లి మరియు గంగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మొక్కజొన్నలో యూరియా చేయవలసిన మోతాదు కంటే అధికంగా రైతులు వాడటం జరిగిందని ప్రస్తుతం యూరియా అవసరం లేదని ఈ దశలో పొటాష్ వేసుకోవాలని సూచించారు. పొటాష్ వేసుకోవడం వల్ల గింజ గట్టిపడటం మరియు నాణ్యత పెరుగుతుందని రైతులకు తెలియజేశారు. శనగ పంట ఇంకొక పది రోజుల్లో కోతకు వస్తుందని ప్రతి రైతు కూడా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం మొక్కజొన్న వేసుకున్న రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు లలిత హర్షవర్ధని మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సురేష్ కి ప్రశంసా పత్రం



గిద్దలూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : మార్కాపురం జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గిద్దలూరు యుపిఎస్ గా సురేష్ ఎంపిక మార్కాపురం జిల్లా ఈసందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ గిద్దలూరు మండలంలో విధి నిర్వహణలో నిజాయితీ, పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకుగాను ఈ గుర్తింపు లభించింది. ఈ పురస్కారం ఆయన సేవలకు మరింత ప్రోత్సాహంగా నిలిచింధని ప్రజలు ప్రశంసించారు.

# సీఎం అందుబాటులో లేనందున తనతో చర్చించేందుకు వచ్చారని స్పష్టీకరణ

భేటీపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది పాలనాపరమైన అంశాలపై జరిగిన సమావేశమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున మంత్రులు ఉప ముఖ్యమంత్రిగా తనతో చర్చించేందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కలిసి ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం చర్చకు దారి తీసిందని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ, కొందరు పిచ్చివాళ్లు ఏవేవో మాట్లాడుతుంటారని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

# భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం.. 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' అన్న ప్రధాని మోదీ

(జనవరి 27) : భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఈఎం)పై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది అన్ని ఒప్పందాలకూ తల్లి లాంటిదని (మదర్ ఆఫ్ ఆల్ డీల్స్) అభివర్ణించారు. ఈ ఒప్పందం ఖరారైతే ఇరు ఆర్థిక వ్యవస్థల మధ్య తయారీ, సేవా రంగాలకు భారీ ఊతం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇండియన్ ఎనర్జీ వీక్ సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని, ఈ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలిపారు. "భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య ఒక చరిత్రాత్మక ఒప్పందం కుదరబోతోంది. ప్రపంచంలోని అనేక దేశాలు దీనిని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా చర్చిస్తున్నాయి. ఈ డీల్ 140 కోట్ల మంది భారతీయులకు, యూరప్‌లోని లక్షలాది ప్రజలకు అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది" అని మోదీ అన్నారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారానికి ఈ ఒప్పందం ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) దాదాపు 25 శాతం, ప్రపంచ వాణిజ్యంలో మూడింట ఒక వంతు వాటా ఈ ఒప్పంద పరిధిలోకి వస్తుందని వివరించారు. ఈ డీల్ ద్వారా భారత్‌లోని టెక్స్‌టైల్స్, జెమ్స్ అండ్ జ్యూవెలరీ, లెదర్ వస్తువుల వంటి రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ఒప్పందం కేవలం వాణిజ్యానికే కాకుండా ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన వంటి ఉమ్మడి విలువల పట్ల నిబద్ధతను కూడా బలపరుస్తుందని మోదీ స్పష్టం చేశారు. భారత్-యూకే వాణిజ్య ఒప్పందానికి ఈ డీల్ అదనపు బలాన్ని ఇస్తుందని ఆయన జోడించారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

ప్రణాళికలపై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

20 ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళికలు

గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అనేక ప్రాజెక్టులను పెండింగ్?లో పెట్టిందని ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే వాటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. మొత్తంగా 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు, మరో 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీరందించవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ ప్రాజెక్టులు చేపట్టాలని, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లి, పోలవరం-వంశధార నదుల అనుసంధానం చేపట్టవచ్చని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా రాయలసీమ

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను పండించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిందని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన గ్రామీణ రహదారుల నెట్?వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్, గ్లోబల్ కనెక్టివిటీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ బృహత్తర ప్రణాళికల అమలుకు పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:

- వెలిగొండ ప్రాజెక్ట్
- కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- పాలేరు రిజర్వాయర్
- మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్
- శ్రీ బాలాజీ రిజర్వాయర్
- కుప్పం బ్రాంచ్ కెనాల్
- పుంగనూరు బ్రాంచ్ కెనాల్
- మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు
- అట్లూరుపాడు-మేర్లపాక ఎస్ఎస్ఎల్పీ
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులు
- జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
- జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు
- అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్
- మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు
- పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- కడప, కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి
- అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు
- పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు
- ఏడు జిల్లాల్లో 1,011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి.

# ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారు

ఆంబోతుల్లా రంకెలు వేస్తూ, ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రూపొందిన మంచి పథకాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. రాబోయే ఏప్రిల్ నెలలో మళ్లీ కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని, ఆ తర్వాత మరో మూడు దఫాలుగా ఇళ్లు మంజూరీ చేస్తామని ప్రకటించారు. ప్రజలు గతంలో ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోందని స్పష్టం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరిక మేరకు నియోజకవర్గానికి రూ.1.30 కోట్ల నిధులు మంజూరు చేశానని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేటలో మూడుసార్లు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు ఎవరినీ ఎదగనీయకుండా ధృతరాష్ట్రుని పాలన చేశాడని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలు తరిమికొట్టిన తర్వాత ఇప్పుడు వర్ధన్నపేట మునిసిపాలిటీపై అవాకులు, చవాకులు పేలుతున్నారని దుయ్యబట్టారు.

# కేంద్రానికి ధర్మాన లేఖ రాయడం సిగ్గుచేటు

సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ సూచనలకు విరుద్ధంగా వైసీపీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించేలా చట్టంలో మార్పులు చేసిందని సోమిరెడ్డి ఆరోపించారు.

కేంద్రం 'ప్రభుత్వ అధికారులను' నియమించమంటే, వైసీపీ 'ఏ వ్యక్తినైనా' అనే పదం చేర్చి తమకు అనుకూలమైన రిటైర్డ్ అధికారులను కీలక పోస్టుల్లో కూర్చోబెట్టిందని విమర్శించారు. భూ వివాదాల పరిష్కారానికి దశాబ్దాలుగా ఉన్న సివిల్ కోర్టుల అధికారాన్ని ఈ చట్టం తొలగించి, సర్వాధికారాలను టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (TRO) చేతిలో పెట్టిందని మండిపడ్డారు. దీనివల్ల ఓ సామాన్య రైతు తన భూమి కోసం నేరుగా హైకోర్టుకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారని, ఇది పేదలకు ఉరితాడు వేయడమేనని అన్నారు. యజమాని దగ్గర ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లకు విలువ లేకుండా చేసి, ఆన్‌లైన్ రికార్డులే ప్రామాణికమనడం వెనుక భూములను కబళించే భారీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రీ-సర్వే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాలను 22ఏ జాబితాలో చేర్చారని సోమిరెడ్డి పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గమైన సర్వేపల్లిలో అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు వేల ఎకరాలను వివాదాల్లోకి నెట్టారని, ఈ అక్రమాల వల్లే నలుగురు తహసీల్దార్లు సస్పెండ్ అయ్యారని గుర్తుచేశారు. పొదలకూరు మండలంలోని మర్రిపల్లి గ్రామంలో 566 ఎకరాలు, పర్లపల్లిలో 445 మంది రైతులకు చెందిన 254 ఎకరాలను అన్యాయంగా వివాదాస్పదం చేశారని గణాంకాలతో సహా వివరించారు. "మా తాతలు సంపాదించిన ఆస్తులపై జగన్ ఫోటో ఏంటి? ఇది నియంతృత్వ ధోరణి కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# అది టీడీపీ రక్తంలోనే లేదు.. అంతా చంద్రబాబు సైనికులమే

ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టివేత

విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

# అమరావతి రైతులకు తుది విడత ప్లాట్ల కేటాయింపు

అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈ-లాటరీ ప్రక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ-లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

# మేడారానికి దారులు ఇలా...

భూపాలపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక మహారాష్ట్ర, కాళేశ్వరం, భూపాలపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, ఆదిలాబాద్, కరీంనగర్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు కమలాపూర్ క్రాస్ వద్ద నుంచి రాంపూర్, గొల్లబుద్ధారం, బయ్యక్కపేట, నార్లాపూర్ మీదుగా మేడారం సమీపంలోని ఊరట్టం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వరకు చేరుకోవాలి. వీరు తిరిగి అదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి మీదుగా ఊరట్టం పార్కింగ్ స్థలాలకు అనుమతించనున్నారు. వీరు తిరిగి ఇదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇక వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మేడారం వచ్చేందుకు తాడ్వాయి రూట్‌ను పోలీసులు ప్రత్యేకంగా కేటాయించారు. వీరు తిరిగి అదే దారిలో వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేపట్టారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్

వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. ఈ వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరపున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరపున ఆదిత్యా గుప్తా, మెటా తరపున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# భోగాపురానికి గుడ్ న్యూస్


గుజరాత్‌లలో తయారీ యూనిట్‌లను ఈ ఎంబ్రాయర్ సంస్థ నెలకొల్పనుంది. దీంతో భోగాపురంలో ఎంబ్రాయర్ చేత యూనిట్ ఏర్పాటు చేయించేందుకు ఏపీ ప్రయత్నిస్తోంది. భూమితో పాటు మౌలిక సదుపాయాలనూ కల్పిస్తామని ఎంబ్రాయర్‌కు ఏపీ ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో భోగాపురంలో మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్‌హాల్(ఎంఆర్ఓ), ఏరోస్పేస్ క్లస్టర్లను సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బ్రెజిల్‌కు చెందిన ఈ ఎంబ్రాయర్.. చిన్న, మధ్యస్థ ప్యాసింజర్ విమానాలతో పాటు సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలనూ తయారు చేస్తోంది. మరోవైపు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్ మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. అందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 4న ఈ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ సహా పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతో పాటు విమానయాన సంస్థ అధికారులు నాడు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్‌పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ వెల్లడించింది. జూన్ 26న ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నారు.

# భారతదేశం ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రజాస్వామ్య దేశం



రంగంపేట, జనవరి 27 (అమరావతి న్యూస్) : భారతదేశం ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రజాస్వామ్య దేశంగా పేరొందిధని గ్లోబల్ విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ ముప్పిడి సత్యవాణి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగం పేట మండలం, నల్లమిల్లి గ్రామంలో గల గ్లోబల్ విజన్ స్కూల్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నల్లమిల్లి, సింగంపల్లి గ్రామాలలో ర్యాలీ నిర్వహించి భారత దేశం యొక్క కీర్తిని దేశీయ స్ఫూర్తిని జేజేలు పలుకుతూ గ్రామ ప్రజలందరకూ ఉత్సహం కలిగేలా ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి సత్యవాణి ప్రసంగిస్తూ అలనాడు మన దేశ నాయకుల కృషి స్వతంత్ర భారత దేశం ఒక గొప్ప సైనిక, విజ్ఞాన, ఆర్థిక, సామాజిక శక్తి గా ఆవిర్భవించి, అబివృద్ధి పొందిన దేశాలతో శాస్త్రీయ , వైద్య విజ్ఞాన , సైనిక విషయాలలో పోటీ పడుతుందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగం దేశ ప్రతీ పౌరునికి సమాన హక్కులు అనగా ప్రాథమిక హక్కులు అనగా వాక్కు, మత హక్కులు సమానంగా లభించాయని తెలియజేసిరి. గణతంత్ర దినోత్సవ సందర్భముగా తలపెట్టిన ర్యాలీ కరెస్పాండెంట్ జాన్ డీన్ జెండా వూపి ప్రారంబించగా, విద్యార్థిని, విద్యార్థులు వందేమాతరం నినాదాలతో గ్రామ వీధులలో మారు మ్రోగించిరి. విద్యార్ధిని విద్యార్థుల ఉత్సాహ బరితమైన నినాధాలతో సాగిన ర్యాలీ గ్రామస్తులను, గ్రామ నాయకులను బాగా ఆకట్టుకొశీది. విద్యార్ధిని విద్యార్థులలో దేశ స్ఫూర్తి నింపడం చాలా అవసరమని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ఈనాటి దేశ పౌరులలో దేశాన్ని ప్రేమించడం ఎంతో అవసరం అని, సమాజం బలంగా ఉంటేనే, దేశం బలంగా ఉన్నతంగా కొనసాగుతుందని, విభిన్న సంస్కృతి, సంప్రదాయ, మత , బాష, ప్రాంత ప్రత్యేకతలు కల్గి సమిష్టి గా ఉన్న ఏకైక ప్రజా స్వామ్య దేశం మన భారత దేశం అని కరస్పాండెంట్ జాన్ డీన్ పేర్కొన్నారు. స్కూల్ ఇంచార్జ్ రాజ్ కుమార్ నాయకత్వం లో , వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ముందుండి కార్యక్రమం నడిపించారు. ఈ గొప్ప సామాజిక ఆలోచన స్పృహ, మరియు దేశీయ వాదనతో కూడిన ర్యాలీ లో గ్లోబల్ విజన్ స్కూల్ ఉపాద్యాయులు ఎంతో ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులను గ్రామ పురవీధులలో నడిపిస్తూ ర్యాలీ ని జయప్రదం చేశారు.

# నేటి నుండి శ్రీభజేనారాయణస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు



రంగంపేట, జనవరి 27 (అమరావతి న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ ఇలవేల్పు శ్రీదేవి, భూదేవి సమేతశ్రీభజేనారాయణస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్, కార్యనిర్వాహణాధికారి ఎం. రాంబాబురెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ బుధవారం మాఘ శుద్ధ దశమి సాయంత్రం 5గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణ, తీర్థగోష్టి, 29 వతేదిన గురువారం భీష్మ ఏకాదశి మహా పర్వదిన మహోత్సవం సందర్భంగా పల్లకడియం గ్రామ కాపురస్తులు స్వర్గీయ మాచిన వెంకట్రామచౌదరి కుటుంబ సభ్యుల పేరుతో ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశి రోజు రాత్రి 10 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ భజేనారాయణస్వామి వారి కళ్యాణ మహోత్సవం, గ్రామసేవ, 30 వతేదీ శుక్రవారం స్వామి వారికి నిత్య మంగళశాసనలు, నిత్యహోమం, తీర్థగోష్టి,31వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సదస్యం, ఫిబ్రవరి1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు మహా పూర్ణాహుతి, ధ్వజారోహణ, శ్రీచక్రస్నానం, వసంతోత్సవం, సాయంత్రం 6 గంటలకు ద్వాదశరాధన, శ్రీ పుష్పయాగం, ద్వాదశప్రదక్షిణలు, చోరోత్సవం, తీర్థగోష్టి, వడిశలేరు సత్సంగ భజన సమాజంచే పవళింపు సేవా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్ని వైజాగ్ వాస్తవ్యులు పాంచరాత్ర ఆగమ శాస్త్రపండితులు మొలుగు రామకిషోరాచార్యులు, నిత్య కార్యక్రమాలన్ని ఆలయ అర్చకులు చిలకమర్రి తిరుమల శ్రీనివాసాచార్యులు, ప్రసాద వితరణాకైంకర్యాలు వంగళ శ్రీనివాసాచార్యులు, తళిహకస్వామిల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. 29 వతేదీ స్వామివారి కళ్యాణం రోజు రాత్రి వడిశలేరు శ్రీ వీరసాయి మ్యూజికల్ ఫుల్ బ్యాండ్, రాజమండ్రి శ్రీ ఉమా నృత్యనీకేతన్ వారిచే కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన, రాజమండ్రి చంద్రిక ఈవెంట్స్ వారిచే ఆర్కెస్ట్రా డాన్స్, వీరవాసరం శ్రీజ్యోతి సరస్వతి వారిచే కేరళ డ్రమ్స్ వాయిద్య కార్యక్రమాలు, 29వ తేదీన స్వామివారి కల్యాణం రోజున గ్రామ ప్రజల సహకారంతో ఉదయం 11 గంటల నుండి అన్న సమారాధన జరుగునని, ఈ కార్యక్రమాలకు యావన్మంది భక్తులు విచ్చేసి, స్వామి వారి యొక్క అన్నప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా వారు కోరారు.


# సెయింట్ జాకబ్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు





గిద్దలూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు సెయింట్ జాకబ్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల కరస్పాండెంట్ వి.జె. ఎఫ్. రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కంచర్ల నాగరాజు, మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామచంద్రారెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ. వి.ప్రభుదాను మరియు ఇరు పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో ఉన్నత ప్రతిభ కనబరచిన విద్యార్థిని హబీబా కు 5116 రూపాయల ప్రోత్సాహక బహుమతిని రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ.వీరమాసు ప్రభుదాసు కరెస్పాండ్ వీరమాసు రమేష్ బాబు చేతుల మీదు గా విద్యార్థినికి బహుకరించారు. తర్వాత క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రదానం అనంతరం విద్యార్థిని విద్యార్థులు కు మిఠాయిలు పంచడం జరిగినది.

# పురాతన కాలం నుండి పూజలశీదుకుంటున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ భజేనారాయణ స్వామి



రంగంపేట, జనవరి 27 (అమరావతి న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం వ డిసలేరు గ్రామం పూర్వకాలమందు పెద్దాపురం సంస్థానంలో ఉండేది. 1928వ కాలంలో పెద్దాపురం సంస్థానమందలి గల రంగంపేట మండలం, వడిశలేరు గ్రామాధికారి పోతుల వీరన్నకు స్వప్నమందు ఒక ముదిసలి బ్రాహ్మణుడు వచ్చి, నేరేడు పండు చేతికిచ్చి భుజింపమనగా, అది అంతకంతకు బరువై పోగా నేలపై నుంచెను. అందుండి శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమై నాకు ఆలయం నిర్మించమనగా, నేనెంతటివాడను స్వామి అనగా, నీవు ప్రయత్నించు చాలు అనగా, ఏపేరుతో నిన్ను కలవాలి అని అడుగగా, శ్రీ భజేనారాయణస్వామి అని చెప్పి అంతర్ధానమయ్యారు. ఆ ప్రకారము 1925 సంవత్సరంలో ఆలయము నిర్మాణము ప్రారంభించి, 1928వ సంవత్సరంలో పూర్తిచేసి శ్రీ సూరన్న పరమపదించారు. అనంతరం ఆయన కుమారుడైన పోతుల అనంతపద్మనాభమూర్తిచే 2-3 -1928 ప్రభవ నామ సంవత్సరం పాల్గొనమాసం ఏకాదశి శుక్రవారం రోజున శ్రీ పాంచరాత్ర ఆగమన శాస్త్ర ప్రకారము శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణస్వామి వారిని ప్రతిష్టించారు. నాటి నుండి నేటి వరకు దివ్య క్షేత్రంగా భాసిల్లుతూ వడిశలేరు గ్రామ ఇలవేల్పుగా భక్తజన బాంధవుడై శ్రీ భజే నారాయణస్వామి నిత్య పూజలు అందుకుంటున్నారు. 156 ఎకరముల భూమి నాటి భక్తులు స్వామివారి దేవస్థానానికి దానం చేయడంతో, దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ ప్రతి ఏటా భీష్మ ఏకాదశి రోజున స్వామివారి కళ్యాణ తీర్థ మహోత్సవములు, గ్రామస్తులకు భక్తులకు ఘనంగా అన్నదానం నిర్వహించడం విశేషం. నిత్య దూప, దీప, నైవేద్య అర్చనలతో పాటు పుష్యమాసం ప్రత్యేక పూజలు, రథసప్తమి, భీష్మ ఏకాదశి, వైకుంఠ ఏకాదశి తదితర హిందూ పర్వదినాలలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కొండంత అండగా శ్రీ భజే నారాయణస్వామి నిలవడం గ్రామస్తుల పుణ్యఫలం. తూర్పుగోదావరి జిల్లాలో అన్నవరం సత్యదేవుని తర్వాత దివ్యక్షేత్రంగా వడిశలేరు భజేనారాయణ స్వామి దేవస్థానం భాసిల్లుతోంది. స్వామివారిని దర్శించాలి, దివ్యమైన ఆశీస్సులు పొందాలి.

# ఆయాకు నిత్యవసరాలు అందజేసిన బండ్రెడ్డి రజిని



బాపట్ల, జనవరి 27 (అమరావతి న్యూస్) : బాపట్ల పట్టణంలో ని 3వార్డ్ రాజీవగాంధీ కాలనీలో ఉన్న అంగన్వాడీ స్కూల్ లో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని అంగన్వాడి కేంద్రంలో చదువుకునే పిల్లలకు రాసుకోవటానికి పలకలు,పండ్లను అందజేశారు. పిన్న వయసులోనైనా పెద్దవారైనా మొక్కే మొదటి వ్యక్తి మాతృమూర్తి అమ్మే... ఆ అమ్మను మించి ఆప్యాయతతో పిల్లలకు ఆహారాన్ని వండి పెడుతున్న తిరుపతమ్మ అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న ఆయా స్థితిగతులను చూసి వృధాప్యవయసులో కూడా తను కష్ట పడి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తునందుకు అంగన్వాడీ ఆయాని మెచ్చుకుంటూ రజని ఆయాకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందచేయుటం జరిగింది. పిల్లలు బాగా చదువుకుని మంచిగా పెరు సంపాదించి పలు సేవా కార్యక్రమాలు చేయాలనీ తెలియచేసారు. ఈకార్యక్రమంలో రజనితో పాటు ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ అందచేసిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి



గిద్దలూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో విద్యకు పెద్దపీట వేస్తూ, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా "పూలమాలలు, శాలువాలు వద్దు, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులే ముద్దు" అని ఇచ్చిన పిలుపుతో నూతన సంవత్సర వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతూ అందచేసిన విద్యా సామాగ్రిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు మరియు స్కేళ్లను అందచేశారు. అలాగే 9వ తరగతి విద్యార్థినులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులంతా కష్టపడి చదివి, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నాగభూషన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, బిల్లా రమేష్, లోక్కు రమేష్, పట్టణ టీడీపీ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు




బాపట్ల, జనవరి 27 (అమరావతి న్యూస్) : 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలను స్థానిక ఈకో హౌస్ నందు నిర్వహించుట జరిగినది. సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్ పోటీలను ప్రారంభిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలుగుతీయుట పెంపొందించుట నేటి బాలురే రేపటి పౌరులు కనుక భారత రాజ్యాంగం గురించి జాతీయ నాయకుల గురించి అవగాహన కలిగించే క్రమంలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపినారు. పై కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ పంగులూరి హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్ ట్రెజరర్ చెన్నంశెట్టి కేశవులు జాయింట్ సెక్రెటరీ మాధువుల సూరిబాబు ఎన్విరాన్మెంట్ వింగ్స్ సెక్రెటరీ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీ విజేతలు - జూనియర్స్ 1- ఎం జాహ్నవి. 2- ఎన్ లక్ష్మి సాయి లేఖన 3- ఎస్ అభిషేక్.

సీనియర్ విభాగం-

1- బి వర్ష. 2- ఎన్ ప్రవళిక. 3- కే హర్ష రాణి.


క్విజ్ పోటీ విజేతలు

1- జె. హితిక్. 2- ఎస్ నిత్యశ్రీ. 3- బి సామ్యుల్.

ఏవివి ఉన్నత పాఠశాల,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, విద్యార్థులు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

### కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు 555వ జయంతి వేడుకల కార్యక్రమం



చిలకలూరిపేట, జనవరి 27 (అమరావతి న్యూస్) : విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ శ్రీకృష్ణదేవరాయల వారి 555 జయంతి వేడుకలలో భాగంగా వారిని స్మరించుకుంటూ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ది. 27-1-2026 మంగళవారం ఉదయం 10-00 గంటలకు చిలకలూరిపేట, 25వ వార్డు జాగుపాలెం నందు గల యానాది కాలనీలోని పేదలకు దుప్పట్లు మరియు దోమతెరలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘ నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. తదుపరి భాస్కర్ హాల్ సెంటర్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపు నాయకులు అందరూ కూడా శ్రీకృష్ణదేవరాయలు ఘనత గురించి అలాగే ఆ కాలంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. శ్రీ కృష్ణదేవరాయలు కాలంలో సనాతన హిందూ ధర్మాన్ని పాటిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీశైలం దేవస్థానం శ్రీకాళహస్తి దేవాలయం అలాగే ఎన్నో దేవాలయాల నిర్మాణం చేయడం శ్రీకృష్ణదేవరాయలకే సాధ్యమైందని ఈ సందర్భంగా పాల్గొన్న కాపు నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘం నాయకులు ఉయ్యూరు నరసింహారావు గోవిందు శంకర్ శ్రీనివాసన్ మల్లెల శివ నాగేశ్వరరావు ఊస రమేష్ ఊస రాఘవ వాట్టెం శ్రీనివాస్ రామిశెట్టి శివప్రసాద్ రంగిశెట్టి పూర్ణచంద్రరావు మంగు నాగరాజు పక్కల రమేష్ ఇంటూరి శివ నాగేశ్వరరావు బందరు కృష్ణ ప్రసాద్ కమ్మిలి శివరామకృష్ణ మిరియాల లక్ష్మీనారాయణ మారెళ్ళ శ్రీనివాసరావు శంకరపు పిచ్చయ్య భవనం శ్రీనివాసరావు పువ్వాడ నాగు తంగేళ్ల శివప్రసాద్ తంగేళ్ల రామ్మోహన్ రావు కోట చంద్ర తదితర కాపు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమరావతి న్యూస్

బుధవారం 28-1-2026

## ముద్దన అప్పారావు పార్తివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, జనవరి 27 (అమరావతి న్యూస్) : యడ్లపాడు మండలం జగ్గాపురం గ్రామం స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య ముఖ్య అనుచరులు, మండల సీనియర్ నాయకులు ముద్దన అప్పారావు నిన్న స్వర్గస్తులైనారు. ఆ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, నాయుడు రమేష్... అలాగే ఆ గ్రామంలోని కీర్తిశేషులు బోడి హనుమంతరావు సతీమణి మస్తానమ్మ కూడా నిన్న స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముద్దన పున్నారావు నాగమ్మ ను వారి స్వగృహమునందు కలిసి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దన రామయ్య, ముద్దన నాగేశ్వరావు, వలేటి హిమవంతరావు, వేగిశిన అంజిరాజు, నాగండ్ల సాంబశివరావు, కల్లూరి బుల్లియ్య బొల్లినేని మదనయ్య, దొప్పలపూడి హరిబాబు, నాగభూషణం, దావల సునీల్, శ్యామ్ పాల్ తదితరులున్నారు.

## ఉత్తమ ఏ బీసీ డబ్ల్యూ ఓ కి ఘన సన్మానం



గిద్దలూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : ఈరోజు మన ఏ బి సి డబ్ల్యూ ఆఫీసర్ నందు..గిద్దలూరు బిసి సహాయ సంక్షేమాధికారి దమ్మాల హరిప్రసాద్ ఉత్తమ ఏ బీసీ డబ్ల్యూ ఓ గా అవార్డు పొందిన శుభ సందర్భంగా .. రిటైర్డ్ ఏ బి సి డబ్ల్యూ ఓ సూరే సుబ్రమణ్యం రిటైర్డ్ హెచ్ డబ్ల్యు ఓ సూరే కొండయ్య మరియు మల్లికార్జున స్వామి ఘనంగా హృదయ పూర్వక సన్మానం చేయడం జరిగింది.

## నవతరం పార్టీ ఆధ్వర్యంలో ప్రజావారధి కార్యక్రమం

### – జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

మంగళగిరి, జనవరి 27 (అమరావతి న్యూస్) : ప్రభుత్వం ద్వారా స్థానిక సమస్యలు పరిష్కారం చేసేందుకు నవతరం పార్టీ చేపట్టిన ప్రజావారధి కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతుంది అని జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ వద్ద చేపట్టిన కార్యక్రమంలో స్థానికులు పలు సమస్యలు వివరించారు.మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని వారికి తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం గ్రీవెన్స్ పెండింగ్ లేకుండా చేస్తుందని తెలిపారు. బుధవారం నాడు దుగ్గిరాల మండల కేంద్రంలో వినతి పత్రాలు స్వీకరిస్తామని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ రజాక్ పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

బాపట్ల, జనవరి 27 (అమరావతి న్యూస్) : బాపట్ల పురపాలక సంఘం, మునిసిపల్ కమిషనర్ జి.రఘునాధ రెడ్డి ఆధ్వర్యంలో ది.24-01-2026 న జరిగిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కారుమూరి హనుమంత రావు కాలనీలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా 14వ వార్డు కు సంబంధించిన సమస్యలను స్థానిక ప్రజలు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి విన్నవించారు.పురపాలక సంఘమునకు చెందిన మాణిక్యమ్మ చాకలి చెరువు నందు చెట్లు అధికంగా పెరిగి ఉండటం, పరిసర ప్రాంతం దయనీయ స్థితిలో ఉండటంతో పాములు తదితర ప్రమాదకర జీవులు నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయని ప్రజలు శాసన సభ్యుల వారికి ఫిర్యాదు చేశారు.సదరు సమస్య విషయమై శాసనసభ్యులు తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ని ఆదేశించారు. శాసనసభ్యుల ఆదేశాల మేరకు కమిషనర్ సంబంధిత మాణిక్యమ్మ చాకలి చెరువు పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు.ప్రస్తుతం ఆ ప్రాంతం శుభ్రంగా, సురక్షితంగా ఉందని అధికారులు తెలిపారు.



## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలన్న గిరిజన సంఘాల నాయకులు



విజయవాడ, జనవరి 27 (అమరావతి న్యూస్) : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించాలని కోరుతూ మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ఎస్టీ కమిషన్, చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డికి గిరిజన సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చైర్మన్ తెలిపారు. ఈ గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల హామీల్లో భాగంగా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించే విధంగా చేస్తామని ఆనాడు చెప్పడం జరిగింది. ఆ విధంగా చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా జరిపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరిగే విధంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జటావతూ.బాలాజీ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, నాయకులు బి. రాంబాబు వి.శివుడు నాయక్,హారి నాయక్ టోపాటు ఎస్టీ కులస్తుల పెద్ద నాయకులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు ఎంపీడీవో ని సన్మానించిన గాలి మురళి నాయుడు



తొట్టంబేడు, జనవరి 27 (అమరావతి న్యూస్) : తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ కి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గాలి.మురళి నాయుడు మంగళవారం నాడు దుశ్యాలతో ఘనంగా సన్మానించి అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి.మురళి నాయుడు మాట్లాడుతూ మండలానికి ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ కి ఈ అవార్డు 2 వ సారి దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆయన మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా చరవాణి ద్వారా వెంటనే పరిష్కరిస్తారని అలాంటి వారికి ఇలాంటి పురస్కారాలు రావడం చాలా ఆనందమని తెలియజేశారు.ఇంకా మరెన్నో ఉత్తమ అవార్డులు రావాలని ఆయన శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసునాంబ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో తిమ్మాపురం ఆలయానికి రూ.56.25 లక్షలు మంజూరు

### – మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన తిమ్మాపురం గ్రామస్తులు, నాయకులు

యడ్లపాడు, జనవరి 27 (అమరావతి న్యూస్) : రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక చొరవతో యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాచీన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం రూపురేఖలు మారనున్నాయి. గ్రామస్తులు గతంలో మంత్రి లోకేష్ దృష్టికి ఆలయ అభివృద్ధి అంశం తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో తిమ్మాపురంలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో ముఖమండపం, ఆలయ అభివృద్ధి పనులు కోసం దేవాదాయ శాఖ మొత్తం అంచనా వ్యయం 62 లక్షల 50 వేల రూపాయలు కాగా, మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ 6,25,000, సిజిఎఫ్ నుంచి 56 లక్షల 25వేల రూపాయలు మంజూరు చేయడమైనది. దేవాలయం అభివృద్ధి కోసం అడిగిన వెంటనే దేవదాయ, ధర్మదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆలోచనలను గౌరవిస్తూ, దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం అభినందనీయమని, ఈ నిధులతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి, భక్తులకు, గ్రామ ప్రజలకు అవసరమైన మరింత సౌకర్యాలు కల్పించే అవకాశం కలుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును అందిస్తున్నమంత్రి నారా లోకేష్‌కు రుణపడి ఉంటామన్నారు.



## ప్రతీ పౌరుడు ఒక సుభాష్ చంద్రబోస్, ఒక అల్లూరి, ఒక భగత్ సింగ్ లా ఆదర్శ వంతులు కావాలి

ఆలమూరు, జనవరి 27 (అమరావతి న్యూస్) : ఘనతంత్ర దినోత్సవ వేడుకలులో పాల్గొన్న జనసేన నాయకులు, ఆలమూరు మండల కాపునాడు అధ్యక్షులు డాక్టర్ శ్రీ చల్లా బాబీ ఆలమూరు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 77 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ వేడుకలులో జనసేన నాయకులు, ఆలమూరు మండల కాపునాడు అధ్యక్షులు, స్కూల్ పేరెంట్స్ కమిటీ గౌరవ సభ్యులు డాక్టర్ శ్రీ చల్లా బాబీ పాల్గొని ముందుగా జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి విగ్రహం లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం MEO, స్కూల్ HM శ్రీ అప్పాజీ గారు జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా, శ్రీ బాబీ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ బాబీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, పెద్ద రాజ్యాంగం, కలిగిన దేశం భారత దేశమని, దేశానికి దశా, దిశా నిర్దేశం చేసిన గొప్ప రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజు జనవరి 26 అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను తలచుకుని వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో పయనించడమే ఆ మహానుభావులకు మనమిచ్చే నివాళి అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలని, గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర సమరయోధులందరినీ స్మరించుకుని వారి బాటలో పయనించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చీజజ విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డాక్టర్ బి రవి



ఎడ్లపాడు, జనవరి 27 (అమరావతి న్యూస్) : పల్నాడు జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ బి.రవి ఎడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, ఓపీ, ఐపీలో అందుతున్న వైద్య సేవలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (EHR) వాడకం గురించి విచారించారు. ఇన్‌పేషెంట్లకు అందుతున్న సేవల గురించి ఆరా తీసుకుని, రోజువారీ హాజరు గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల ఆమోదు తగ్గకుండా చూడాలని, పీహెచ్‌సీలోనే కాన్పులు ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీకి ఆభ (ABHA) ఐడీలు తప్పనిసరిగా నమోదు చేయాలని డా.రవి ఆదేశించారు. పీహెచ్‌సీ ఆవరణలో నిర్మిస్తున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (BPHU) నిర్మాణ పురోగతిని కూడా పరిశీలించారు. సిబ్బందికి ఇచ్చిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని తగిన సూచనలు చేశారు. మరోవైపు, ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కొండవీడు ఫెస్ట్‌కు మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు అవసరమైన సిబ్బంది, మందులు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాలను పరిశీలించిన తహశీల్దార్ సలీమా



బాపట్ల, జనవరి 27 (అమరావతి న్యూస్) : బాపట్ల మండలం చెరువు గ్రామంలో జరుగుతున్నటువంటి రీ సర్వే కార్యక్రమమును బాపట్ల తహశిల్దారు షేక్ షలీమా పరిశీలించడం జరిగినది రి సర్వే జరుగుతున్న అన్ని గ్రామాలలో గ్రామ సర్వేయర్లు మరి గ్రామ రెవిన్యూ అధికారులు ముందుగానే రైతులకు 14, 15 నోటీసులు ఇచ్చి వారి హక్కు పత్రములుతో సర్వేకు హాసరు అయ్యేవిధముగా చూడవలేనని ఆదేశించారు.

THIS NEWSPAPER IS PUBLISHED BY PANDITI SUNEEL FROM 5-27, TALUKA OFFICE, STREET PODILI, MANDALAM, PRAKASAM, ANDHRA PRADESH - 523240. ON BEHALF OF PANDITI SUNEEL EDITED BY PANDITI SUNEEL AND PRINTED BY HARI PRINTERS AND PUBLICATIONS AT S NO 25, FLAT NO 51, NEAR B V SUBBIAH HIGH SCHOOL ROAD, PENRAMITTA, SANTHANUTHALAPADU, PRAKASAM, ANDHRA PRADESH - 523225.